నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శుక్రవారం | అక్టోబర్ 20, 2023 | www.navatelangana.com

అనారోగ్యంతో మోహన్ నాయక్ మృతి



నవతెలంగాణ - మహమ్మదాబాద్

మండల కేంద్రంలోని లోని ఆముదాల గడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలోని బొట్ల గడ్డ తాండకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మోహన్ నాయక్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి తనయుడు డాక్టర్ రితిక్ రెడ్డి మృతుని కుటుంబానికి పరామర్శించి రూ. 5 వేల తక్షణ ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు కింద 5 లక్షల రూపాయలు ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెనకాల మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాచారం రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దయిపల్లిలో బొడ్రాయి పండుగ



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల్ పరిధిలోని పెద్దాయపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం గురువారం గ్రామ సర్పంచ్ శంకర్ అధ్యక్షతన బొడ్రాయి పండుగ ప్రతిష్ట కార్యక్రమం చేశారు. హనుమాన్ దేవాలయంలో పూజలు చేశారు. శుక్రవారం కోట మైసమ్మ బోనాలు జరుగుతాయని సర్పంచ్ తెలిపారు. ఆయన వెంట గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

ప్రలోభాలకు గురి చేసేలా

మేనిఫెస్టోలు

రేవు దాటే వరకు ఓడ మల్లయ్య ఆ తర్వాత బోడి మల్లయ్య అన్న చందంగా రాజకీయ పార్టీలు వివరిస్తున్నాయి. ఎన్నికలకు ముందు ఉచిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమాన్ని విస్మరిస్తున్న పాలకులు ఉన్నారు. 2018లో జరిగిన ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు అనేక వాగ్దానాలు చేశాయి. ప్రధానంగా బీఆర్ఎస్ నిరుద్యోగులకు బృతి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు కాలేదు. ప్పుడు ఇస్తున్న రాజకీయ నాయకుల హామీలు చూస్తుంటే... గతం గుర్తుకొస్తుందని ఓటర్లు విచారం వ్యక్తం చేస్తున్నారు.

- ఉచిత హామీలతో అధికారంలోకి వచ్చి
- ప్రజల సొమ్ము పార్టీలు దానం
- ప్రభుత్వాలు చేసిన అప్పుడు ప్రజలపై
- అధికారం ఇస్తే స్వంత ఇంటి నుండి ఇచ్చినట్లు బిల్డపులు...
- సాధ్యసాద్యాలుపై దృష్టి సారించాలి
- విద్య, వైద్యం ఉపాధి కోసం అవకాశాలు కల్పించాలి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలోనే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అన్ని రాజకీయ పార్టీలు ప్రజలను ఆకర్షించే విధంగా మేనిఫెస్టోలను విడుదల చేస్తున్నాయి. ఈ మేనిఫెస్టోలోని అంశాలన్నీ ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేటట్లు ఉన్నాయని మేధావి వర్గాలు విమర్శలు చేస్తున్నాయి. ఉచిత హామీలు పార్టీలు విడుదల చేసే మేనిఫెస్టోలపై నియంత్రణ కొరవడిందనే విమర్శలు ఉన్నాయి. ఇచ్చిన హామీలను అమలు జరిగేలా చూసే ఒక విధానం లేకపోవడం పట్ల రాజకీయ పార్టీలు దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నాయి.

కేంద్ర ఎన్నికల కమిషన్ దృష్టి సారించి ప్రలోభాలకు గురి చేసే అంశాలను పరిగలోనికి తీసుకొని చర్యలు తీసుకోవాలని విద్యావంతులు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఉచిత పథకాలు ఇతర హామీలు సాధ్యాసాధ్యులపై పార్టీలు పరిగణలోనికి తీసుకొని పార్టీ లు హామీలు ఇవ్వాలని ప్రజలు అంటున్నారు. ఒకసారి రాజకీయ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీలు ఇస్తే ఖచ్చితంగా అమలయ్యేలా ఒక వ్యవస్థ ఉండాలి. అప్పుడే ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడానికి ఆస్కారం ఉంటుంది.ఉచిత హామీల ప్రభావం ఓటర్ల పై పడి గెలుపోటములపై ప్రభావం చూపుతాయి. రాజకీయాల్లో ఉచిత హామీలు మంచివే అయినా అవి అమలు జరగాల్సిన పరిస్థితి లేదు. .పథకాలు అంటే ఆర్థిక తోడ్పాటు కల్పించేది ఉండాలి కానీ వారికి ఉపాధి కల్పించేలా ఉండాలి.సమాజంలో యువత సన్మార్గంలో నడవాలంటే వారికి నాణ్యమైన విద్య, నల్ వైద్యం ,ఉపాధి అవకాశాలు కల్పిస్తే మిగతా ఉపాధి అవకాశాలు అంతగా అవసరం లేదు.

పాలకులు చేపట్టిన విధానాల వల్ల దేశాభివృద్ధి లో పురోగతి సాధిస్తుందని అప్పుడే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. . జిల్లాలో నేడు గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి. నిత్యవసర సరుకులు ఆకాశాన్ని అంటాయి .రాష్ట్రాన్ని లూటీ చేసేందుకు అప్పులు చేయడమే రాజకీయ నాయకుల లక్ష్యం అంటూ విమర్శలు ఎక్కువవుతున్నాయి. రాజకీ యంలో అధికారం కోసం తహతహలాడే రాజకీయ పార్టీల నాయకులు ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టి హామీలను కురిపించి తరువాత చేతులెత్తేయడం వారికి పరిపాటిగా మారింది.గారడి మాటలకు ప్రజలు మోసపోవద్దని ప్రతి విషయాన్ని గమనించి మేలుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం ఇచ్చే పథకాలు రాజకీయ నాయకుల ఇంటి నుండి ఇచ్చేవి కావని తెలిపారు. నిత్యవసర సరుకులు ప్రజలు కొనుగోలు చేయడం వల్ల దానిపై ప్రభుత్వం విధించిన పన్ను చెల్లించిన డబ్బు ఖజానాలో జామా అయిన తరువాత వాటి నుంచే పథకాల పేరిట పంపిణీ చేస్తారు .కానీ రాజకీయ నాయకుల ఇంటి నుండి ఇచ్చేవి కావన్నారు.ఇది గమనించని నాయకులు సొంత ఇంటి నుండి ఇస్తున్నామని బిల్డప్ ఇస్తున్నారని పరిశీలకులు అంటున్నారు.కాని రాజకీయ నాయకులు ప్రజల డబ్బుతో జల్సాలు చేస్తూ ప్రజలపై పెద్దరికం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు ప్రవేశపెట్టే మేనిఫెస్టోలను కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణ చేసి సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తర్వాత విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని మేధావి వర్గం సూచిస్తుంది.

లక్ష్మారెడ్డి స్వార్థం కొరకే రింగ్ రోడ్డు

- జడ్చర్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు అనిరుద్ రెడ్డి



నవతెలంగాణ- జడ్చర్ల టౌన్

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తన స్వార్థం కొరకే రింగ్ రోడ్డును అడుగుతున్నారని జడ్చర్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు అనిరుద్ రెడ్డి విమర్శించారు. గురువారం జడ్చర్ల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన లక్ష్మారెడ్డి ఎన్నికలవేళ నియోజకవర్గ అభివృద్ధి కొరకు అడిగిందేమిటయ్యా అంటే రెండు పోలీస్ స్టేషన్లు, ఒక రింగ్ రోడ్డు అని అవి కూడా కేవలం ఆయన స్వార్థం కొరకే అని అన్నారు. పోలీస్ స్టేషన్లో సెటిల్మెంట్లు చేసుకోవడానికి ఈ మధ్యన ఏమన్నా భూములు కొన్నాడేమో వాటి ధరలను పెంచడానికి రింగ్ రోడ్డు అడుగుతున్నాడని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిపై అవగాహన లేకుండా మాట్లాడు తున్నారని స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్మరించి ముఖ్య మంత్రి ముందల తాను అడిగేవి ఇవేనా అని అన్నారు. ఒక పక్కన మంత్రి శ్రీనివాస్ గౌడ్ కంపెనీలలో పని చేసే వారందరినీ మహబూబ్‌నగర్ నుంచి వచ్చేలా కంపెనీ బస్సులను మహబూబ్‌నగర్ వైపు మళ్లిస్తుంటే స్థానికంగా ప్రతి ఇంటి ముందు టులెట్ బోర్డులు కనబడుతున్నాయని, సిగ్నల్ గడ్డ వద్ద బ్రిడ్జి దాటడానికి పాఠశాల పిల్లలకు మూడు గంటల సమయం పడుతుందని బ్రిడ్జిని విస్తరించడం, రైల్వే గేటు మూసి ఉండడం వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు కనపడుటలేనట్లుగా ఉందన్నారు. ఉదండాపూర్ నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పించడానికి చాతకలేదా, వేరే ముంపు ప్రాంతాలలో అక్కడి నాయకులు ఎకరానికి 15 లక్షలు ఇప్పించారాని అది నీకు తెలియదా అన్నారు.సెజ్ పరిశ్రమలలో స్థానికులకు 30 శాతం యువకులకు ఉద్యోగాలు ఇప్పించావా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం వచ్చాక స్థానిక యువకులకు 70 శాతం ఉద్యోగాలు వచ్చేలా జీవో తీసుకువస్తామన్నారు. అయ్యా లక్ష్మారెడ్డి నీకు వయస్సు అయ్యిపోయింది. నీవు జడ్చర్ల అభివృద్ధి అంతా ఎక్కడిది అక్కడే పెట్టావ్, వచ్చే ఎన్నికలలో నీ సొంత గ్రామానికి పోవడం కాయం అని అన్నారు. విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులు అశోక్ యాదవ్,ఆనంద్, అనుప కృష్ణయ్య వంశీ,నర్సింహా, రాంప్రసాద్ పాల్గొన్నారు.

ఎఈ లు, లైన్మెన్లలపై చర్యలు తీసుకోవాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య




నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అడ్డాకల్ మూసాపేట గ్రామాల్లో దళితుల నుంచి బలవంతంగా వసూలు చేస్తున్న మండల ఎఇలు, లైన్మెన్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య డిమాండ్ చేశారు. కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యుత్ అధికారి బీచ్ పల్లి కెవిపిఎస్పకి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్డకల్ ,మూసాపేట గ్రామాల్లో 101 యూనిట్ల లోపు కరెంటు వాడిన లైన్మెన్ బలవంతంగా వసూలు చేయడం దుర్మార్గమన్నారు. ఉచిత విద్యుత్ క్రింద జిల్లాలో 26 వేల మంది ఉన్నారని గుర్తుచేశారు. ఆర్థిక నేరం కింద దళితులను మోసం చేస్తున్న మండల ఎఇ లూ లైన్మెన్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అసెంబ్లీ నియోజకవర్గ మైనార్టీ విభాగం కోఆర్డినేటర్‌గా షా ఫైసల్ నియామకం

నవతెలంగాణ- మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ మైనార్టీ విభాగం కోఆర్డినేటర్ జిల్లా కేంద్రంలోని వీరన్నపేటకు చెందిన షా ఫైసల్ నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర చైర్మన్ షేక్ అబ్దుల్లా సోహైల్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. షా ఫైసల్ జిల్లా మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. ఈసందర్భంగా షాఫైసల్ ను గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మైనార్టీ విభాగాన్ని మరింత పటిష్టం చేయాలని కోరారు. షా ఫైసల్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర మైనార్టీ విభాగం చైర్మన్ అబ్దుల్లా సోహైల్, రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్, అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, సీనియర్ నాయకుడు చంద్రకుమార్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాజా అజ్మత్ అలీ, నాయకులు మొహమ్మద్ అవెజ్, పీర్ సాధిక్ , మూసా ఛావుష్ , ఫక్రు, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.



నాడు దిగుడు బావి నీళ్లు..
నేడు మిషన్ భగీరథ నీళ్లు



బాలానగర్ : కాలం మారుతున్న దృష్ట్యా నాడు దిగుడు బావుల నీళ్ల. బోరు బావుల నీళ్ల తాగేవారు. నేడు తెలంగాణ ప్రభుత్వం కృష్ణానది నుంచి పంప్ ద్వారా శుద్ధి చేసిన నీరు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరుని ప్రభుత్వం అందజేస్తున్నారు. కొన్ని వ్యాపార సంస్థలు నీటిని శుద్ధిచేసి లీటరు నీటికి 20 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో ఫిల్టర్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని పది రూపాయలకు 20 లీటర్ల నీటిని విని యోగిస్తున్నారు. మిషన్ భగీరథ ద్వారా వచ్చిన నీరు స్వచ్ఛంగానే ఉందని పలువురు హర్షం వ్యక్తం చేశారు.నాడు తాగు నీటి కోసం అల్లాడుతున్న జనం నేడు ఇంటి ముందల్నే స్వచ్ఛమైన శుద్ధినీరు సేవిస్తున్నారు. బాలానగర్ మండలంలో 37 గ్రామపంచాయతీలు 27 గిరిజన తండాలున్నాయి ప్రతి తండాకు కూడా మిషన్ భగీరథ నీరు ప్రజలకు ప్రభుత్వం అందిస్తుంది జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్ని గ్రామాలలో రక్షిత మంచినీటి సరఫరా పథకాలను గతంలోనే ప్రారంభించి నీటిని సరఫరా చేశారు.

రాష్ట్రస్థాయి వాలిబాల్ టోర్నమెంట్ ప్రారంభం



రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ యందు67వ వార్షికోత్సవ ఎస్ జీఎఫ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను మహబూబ్‌నగర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఆనంద్ కుమార్ సభ అధ్యక్షత వహించారు. తెలంగాణ రాష్ట్రంలో గల ఉమ్మడి10 జిల్లాలకు సంబంధించిన చదువుతున్న క్రీడాకారులుఈ పోటీలలో పాల్గొన్నారు.ప్రతి జిల్లా నుండి12 మంది బాలికలు మరియు12 మంది బాలురు ఇద్దరూ కోచ్లు ఇద్దరు మేనేజర్లు మొత్తం ఒక జిల్లా నుండి 28 మందిపాల్గొన్నారు.అన్ని జిల్లాల నుండి180 క్రీడాకారులు 50 మంది అఫీషియల్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీమతి లక్ష్మీదేవి, స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకట రెడ్డి, ఎంఈఓ వెంకటయ్య,జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి చెన్నయ్య, అబ్జర్వర్లు భాస్కర్ రెడ్డి , ఖాజా మైనుద్దీన్,ఆర్గనైజింగ్ కార్యదర్శిరమేష్ బాబు,అపిలేట్ ఆర్గనైజర్ వేణుగోపాల్,ఆర్గనైజర్ వడ్డెన్న, తెలంగాణ పిఈటి అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్, సెక్రటరీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

6 గ్యారెంటీలే కాంగ్రెస్ గెలుపు ఖాయం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తున్న ఆరోగ్యారెంటీ పథకాలే పార్టీని అధికారంలోకి తెస్తాయని మాజీ ఎమ్మెల్యే వై శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ పట్టణంలో ని 28 వార్డు కురి శెట్టి కాలనీ లో విస్తృతంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెయిన్ రోడ్లను సింగారం చేసినానని నిధులను దుబారా ఖర్చులు చేసి ఇదే అభివృద్ధి అంటున్నారని ఆయన మండిపడ్డారు. కాలనీలలో పర్యటిస్తే ప్రజల బాధలు తెలుస్తాయి అని ఆయన అన్నారు. కురి శెట్టి కాలనీ లో సానిటేషన్ విధానం ఏవిధంగా ఉందో తెలుసుకోవాలి అని ప్రశ్నించారు. మేము కర్నాటక రాష్ట్రంలో అమలు చేస్తున్న ఐదు గ్యారెంటీ పథకాలతో ఇప్పుడు ప్రజలు ఆనందం ఉన్నారని ఆయన అన్నారు. 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు సతుర్ చంద్రశేఖర్, డీసీసీ జనరల్ సెక్రెటరీ సిరాజ్ ఖాద్రి, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ యాదవ్, జిల్లా మీడియా ఇంచార్జ్ బెనహర్, మహిళా అధ్యక్షురాలు వసంత, కాంగ్రెస్ నాయకులు చల్వగాలి రాఘవేంద్ర, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ,కిషన్ నాయక్, ఖాదర్,షహీం,జిల్లా.పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



రాహుల్ గాంధీ రాసిచ్చిన స్క్రిప్ట్ చూసి చదువుతాడు

- కేసిఆర్ ది కుటుంబ పాలన అయితే మీది తాత ముత్తాతల పార్టీ కాదా ?
- మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న రాహుల్ గాంధీ ఇక్కడి నాయకులు రాసించిన స్క్రిప్టును చదువుతూ ప్రచారం నిర్వహించడం దురదృష్టకరమని రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన క్యాంప్ ఆఫీసులో విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులు ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు .రాష్ట్రం కోసం జైలుకు వెళ్లిన కుటుంబం వారిది అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఎన్నటికీ ఒక్కటి కాదని. కాంగ్రెస్, బీజేపీ కలిసి గుజరాత్ లో మ్యాచ్ ఫిక్సింగ్ కు పాల్పడ్డారని ఆరోపించారు. ఆ రెండు పార్టీలు కలిసి ప్రాంతీయ పార్టీలను ఎదిగనివ్వడం లేదన్నారు. రాహుల్ గాంధీ కుటుంబం అనేక కుంభకోణాల్లో ఇరుక్కుని మోడీ దయ వల్ల కేసుల నుంచి బయట పడలేదా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గేను బొమ్మను ఆయన పేరుకే అధ్యక్షుడు పార్టీ అంత వారి కనుసన్నల్లోనే ఉంటుందన్నారు. గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు చేసిందేమిటో అందరికీ తెలుసన్నారు. మీ పాలనలో 60 శాతం ఉన్న బిసిలకు ఎందుకు బీసీ మంత్రిత్వ శాఖ ఇవ్వలేదని ప్రశ్నించారు. విలేకరులకు సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దేవరకద్రలో గెలుపెవరిదీ ?

దేవరకద్ర నియోజకవర్గం 2009లో ఏర్పడింది. అప్పుడు జరిగిన ఎన్నికల్లో దేవరకద్ర నుంచి దయాకర్ రెడ్డి భార్య సీత నిలబడి గెలిచింది.ఆ తర్వాత జరిగిన 2014 -18లో జరిగిన శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి ఆల వెంకటేశ్వర రెడ్డి విజయం సాధించారు. 2023 లో జరిగే జరిగే ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. ప్రధాన పోటీ కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్యన ఉన్నప్పటికీ గెలుపోటములపై అనేక శక్తులు పనిచేయనున్నాయి. కాంగ్రెస్ నుంచి డీసీసీ అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి ఈసారి గట్టి పోటీ ఇచ్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

- బీఆర్ఎస్ ,కాంగ్రెస్ మధ్య ప్రధాన పోటీ



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

దేవరకద్ర నియోజకవర్గం ఏర్పడిన తర్వాత 2009లో జరిగిన ఎన్నికల్లో టిడిపి నుండి పోటీ చేసిన సీతా దయాకర్ రెడ్డి మొదటిసారి గెలిచారు. 2014లో రాష్ట్రము ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేతిలో ఆమె పరాజయం పాలయ్యింది. 14642 ఓట్ల ఆధిక్యతతో ఆల వెంకటేశ్వర్ రెడ్డి గెలిచారు. రెండోసారి 2018లో 34 385 ఓట్ల ఆధిక్యతతో ఆల వెంకటేశ్వర రెడ్డి తిరిగి గెలుపొందారు. 2023 లో జరిగిన ఎన్నికలలో సైతం ఆయన భారీ మెజార్టీ కోసం కసరత్తు చేస్తున్నారు. ముఖ్యంగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకంతో పాటు పాలమూరు రంగారెడ్డి ద్వారా సాగునీటిని తన నియోజకవర్గానికి తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ తో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఆల పోటీ చేయగా, కాంగ్రెస్ నుంచి డీసీసీ అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి పోటీ పడనున్నారు. ప్రదీప్ కుమార్ గౌడ్ సైతం ఈసారి కాంగ్రెస్ నుంచి టికెట్ కోరుతున్నారు. డీసీసీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అధికార పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. మైనింగ్ ఇసుక మాఫియాగా మారి ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారనే ఆరోపణలు ఆయన చేస్తున్నారు. రెండు సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ను ఈసారి ఓడించి తీరాలన్న పట్టుదలతో వారు ఉన్నారు. ఇక బీజేపీ నుంచి ఎగ్గని నరసింహులు పవన్ కుమార్ రెడ్డి, సుదర్శన్ రెడ్డిలు పోటీ పడుతున్నారు. బీజేపీ పోటి నామ మాత్రమే అయిన గెలుపోటములను నిర్ణయించే శక్తి వారికి ఉంది.

అంతుచిక్కని ఓటరు నాడి

ఇప్పటికే ఒకసారి కేటీఆర్ హరీష్ రావులు దేవరకద్ర నియోజకవర్గానికి వచ్చి పోయారు. ఆల వెంకటేశ్వర రెడ్డి పని విధానం పట్ల ప్రశంసలు కురిపించారు. అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓటర్లు మరోసారి ఆల వెంకటేశ్వర్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. అయినా ఓటరు నాడి రాజకీయ పార్టీలకు చిక్కడం లేదు. ఏ రాజకీయ పార్టీ బహిరంగ సభలు పెట్టిన ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు. ఎవరు నిలబడిన మా మనసులో ఉన్న వాళ్లకే ఓట్లు వేస్తామని తెగేసి చెబుతున్నారు. దీంతో ఈసారి ఓటరు నాడి ఎటువైపు ఉందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి.

పండుగకు పస్తులేనా! : సీఐటీయూ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో పనిచేస్తున్న ఐకెపీ వీవోఏలు పండుగ పూట కూడా పస్తులు ఉండాలా అని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు.గురువారం తెలంగాణ ఐకెపి వీవో ఏ ఉద్యోగుల సంఘం జిల్లా సమావేశం కృష్ణ అధ్యక్షతన సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి హాజరై ప్రసంగించారు. తెలంగాణ ఐకెపి వీవోఏలకు గత తొమ్మిది నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సమ్మె చేసిన కాలానికి కూడా జీతాలు ఇవ్వాలని పెండింగ్ జీతాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.నెల రోజుల క్రితమే బడ్జెట్ రిలీజ్ అయిన, నేటికీ జీతాలు విడుదల కాకపోవడము దుర్మార్గమన్నారు. పండగ పూట కూడా పస్తులుండాలనా అని ఆయన విమర్శించారు. అలాగే జిల్లాలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు కూడా రెండు నుంచి ఐదు నెలలుగా జీతాలు బకాయిలు ఉన్నాయన్నారు. పెద్ద ,చిన్న మధ్యతరహా, తాండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన అనేక పంచాయతీల్లో నెలల తరబడి జీతాలు పెండింగ్లో ఉండడం ప్రభుత్వ బాధారాహిత్యానికి నిదర్శనం అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు లక్షల్లో జీతాలు చేసుకుంటూ మొదటి వారంలోనే జీతాలు తీసుకునే అధికారులు కిందిస్థాయి సిబ్బంది జీతాలు విడుదల చేయడంలో చిత్తశుద్ధి లేదని,ఏదో సాకులు చెబుతూ కాలం గడుపుతున్నారని తెలిపారు. అది తక్కువ జీతాలతో పనిచేస్తున్న గ్రామపంచాయతీ వీవోఏలు నెలలు తరబడి జీతాలు రాకపోవడంతో పండగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని .దసరా పండుగ లోపు జీతాలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ వర్కర్ల ఏవో శంకర్ రావుకి వినతి పత్రం అందజేశారు. కాపీని వాట్సాప్ ద్వారా అడిషనల్ కలెక్టర్ యాదయ్య కు ఎంపీడీవో వెంకటేశ్వర్లు పంపించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రమేష్ ,కృష్ణ ఆబే ద, స్వప్న ,హరిత, బాలమణి ,అలివేల, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- పెబ్బేరులో శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్ ప్రారంభోత్సవం
- మంత్రి నిరంజన్ రెడ్డి



నవ తెలంగాణ పెబ్బేరు

ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం పుర పాలక కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకుని ప్రజలకు పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి మండల పొందాలన్నారు. పెబ్బేరు పురపాలక కేంద్రం దినదినాభివృద్ధి చెందుతూ కార్పొరేట్ హాస్పటల్ సైతం పెబ్బేరులో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం టిఆర్ఎస్ నాయకులు వడ్డే ఈశ్వర్ కు చెందిన సాయి లాడ్జిని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి తో పాటు సింగిల్ విండో అధ్యక్షులు కోదండరామిరెడ్డి టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



నవతెలంగాణ- పాన్‌గల్

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మన ఊరు మన బడి కింద ఉన్నంత పనులు చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం పాన్గల్ మండల సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) మన ఊరు మన బడి నిర్మాణం కొనసాగుతున్న ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు విద్యుత్ 24 గంటలు సరఫరా చేస్తానని ఎంతో గొప్పలు హామీ ఇచ్చిన ప్రభుత్వం కనీసం రైతులకు 12 గంటలు విద్యుత్ సరఫరా చేయడం లేదని వారు ఆరోపించారు. రేమద్దుల గ్రామంలో రైతులు విద్యుత్ సరఫరా చేయాలని మోటర్ కోసం డీడీలు కట్టడం జరిగిందన్నారు. నేటికీ కట్టిన డిడిలకు కనెక్షన్ ఇవ్వలేదన్నారు. లో వోల్టేజ్ సమస్యలు ఏర్పడి విద్యుత్ మోటర్లు కాలి పోతుందని వారున్నారు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కట్టిన డీడీల విద్యుత్ సరఫరా చేయాలని 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఉన్నంత పాఠశాల పనులు నా సరికంగా మారిందని వారు ఆరోపించారు. నాశరకంగా పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారికి సంబంధిత ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కు ఫిర్యాదు చేసినట్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి దేవేందర్, జిల్లా కమిటీ సభ్యులు వేణుగోపాల్,బాల్య నాయక్ సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఏం వెంకటయ్య కే వెంకటయ్య, నిరంజన్ జములయ్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవేట్ పాఠశాలలు సెలవులు పాటించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ



నవ తెలంగాణ- ఆత్మకూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవులు ప్రవేట్ పాఠశాలలో పాటించాలని జిల్లా సహాయ కార్య దర్శి రాఘవ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆత్మకూరు పట్టణంలో ప్రవేట్ పాఠ శాలలు ప్రత్యేక తరగతులు పేరుతో తరగతులు నిర్వహిస్తున్నారని సరైన పద్ధతి కాదని, ఇది తగదని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన సూచనలు ప్రవేట్ పాఠశాలలు పాటించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో మండల నాయకులు భాను ,నాగరాజు, ప్రణయ్ , తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి మహిళ మృతి

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామ శివారులో గురువారం ఉదయం రైలు నుండి జారీపడి మహిళ మృతి చెందింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం గద్వాల పట్టణానికి చెందిన నేహా కౌసర్ భర్త మహమ్మద్ యాసిన్ 26 సంవత్సరాల మహిళ హైదరాబాద్ లోని తన భర్త దగ్గరకు వెళ్లేందుకు కర్నూల్ నుండి కాచిగూడ వెళ్ళే రైలులో ప్రయాణం చేసిందన్నారు.అజ్జకొలు శివారులో కదులుతున్న రైలు నుండి జారిపడటంతో తల,ముక్కు,చేవిలోంచి రక్తం కారిందని ప్రయాణికుల సహకారంతో అంబులెన్సులో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తెలిపారని సూచించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు వెల్లడించారు. మృతురాలికి భర్తతో పాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారన్నారు.

ప్రచారానికి సువిధ యాప్ ఉపయోగించుకోవాలి

నవ తెలంగాణ- ఆత్మకూర్



ఎన్నికల ప్రచారంలో భాగంగా సమావేశాలు,ప్రచారాలకు సంబంధించి ఇంటింటి ప్రచారం, మైకులు లౌడ్ స్పీకర్ల అను మతి, బ్యానర్లు, ర్యాలీలు వాహనాల అను మతులకు సువిధ యాప్ ద్వారా సంబంధిత రిటర్నింగ్ అధికారి నుండి అనుమతి తీసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో ని డాక్టర్లు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట దాస్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డ్స్ , హాజరు పట్టిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్లో వైరస్ ప్రభావం ఎక్కువగా ఉందని దానివల్ల ప్రజలకు జలుబు, దగ్గు ,మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులకు ప్రజల గురి అవుతున్నారని అందుకోసం ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్లు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వచ్చిన వారికి చికిత్స చేసి, సదుపాయాలు లేని ఏడల జిల్లా వైద్య కేంద్రాలకు పంపాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మీ నరసింహ గౌడ్, సూపర్వైజర్ బాలాజీ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ మెటీరియల్ గోదాంను యుద్ధ ప్రాతిపైన పూర్తి చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి



చిట్యాల గ్రామం వద్ద ఉన్న మార్కెట్ యార్డు గోదామును పోలింగ్ మెటీరియల్ సరఫరా, సేకరణ కేంద్రంగా వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తితో కలిసి గోదామును పరిశీలించారు. ఎన్నికల నియమావళి నిబంధనల ప్రకారం గోదాము కు ఉండాల్సిన అన్ని వసతులు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రహరీ గోడ, సీసీ టివి కెమెరాలు వెంటనే పెట్టించాలనీ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ సిబ్బందికి శిక్షణ, భోజన ఏర్పాట్లు, తాగు నీరు, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు వంటి సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి , ఆర్డీఓ పద్మావతి, తహశీల్దార్ యాదగిరి, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

కంట్రోల్ నుంచి పకడ్బందీగా పర్యవేక్షించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్
- కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి

జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా కంట్రోల్ రూం నుండి పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం భవనం 115 లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం ను కలెక్టర్ గురువారం పర్యవేక్షించారు. జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వైకల్ స్టాటిస్టిక్ టీం లు నిర్వహిస్తున్న పర్యవేక్షణ, తనిఖీలు, పారదర్శకంగా ఎలా జరుగుచున్నవి, వివిధ పత్రికల్లో వస్తున్న ప్రచారాలు, టి.వి లలో వచ్చే వార్తలు, ప్రచారాలు సైతం ఒకే చోట నుండి పర్యవేక్షణ జరిగి, సమస్య ఉత్పన్నమయితే నిమిషాల వ్యవధిలో పరిష్కరించే విధంగా కమాండ్ కంట్రోల్ రూంలో ఏర్పాట్లు ఉండాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూం లో విధులు నిర్వహించే సిబ్బంది ని వాళ్లకు కేటాయించిన బాధ్యతలు విధుల పై అడిగి తెలుసుకున్నారు. అప్పగించిన బాధ్యతలను సక్రమంగా పకడ్బందీగా నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా అధికారులు తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.





సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకం

ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించేందుకు సెక్టరీయల్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. గురువారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రజావాణి హాల్లో సెక్టరియల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 19 తర్వాత వచ్చిన ఫారం లను ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్హులైన ప్రతి ఓటరు పేరును ఓటరు జాబితాలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు ఏ. ఈ.ఆర్. ఓ లాగిన్ లో పెండింగ్ లో ఉన్న ఫారం 6,7 పై వివరాలు తహిసిల్దర్లను అడిగారు. అక్టోబర్4 న ప్రచురించిన ఓటరు జాబితాలో దివ్యాంగులు, వయోవృద్ధుల ను గుర్తించి జాబితాలో మార్కింగ్ చేయడం పూర్తి అయ్యిందా అని అడిగి తెలుసుకున్నారు. ఫారం 12 డి ఫారం పంపిణీ పై పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులకు అందరికీ ఫారం 12డి అందేవిధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మండలాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు పకడ్బందీగా అమలు జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. ప్రవర్తన నియమావళి ఉల్లంఘన లను గురించి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ ఎస్.తిరుపతి రావు, ఆర్డీవో పద్మావతి, తహశీల్దార్లు, డి టి లు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ- పాన్‌గల్

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో రెండు ప్రభుత్వాలు విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ విమర్శించారు. రెండు ప్రభుత్వాలు వ్యతిరేకంగా వాము పక్షాలు పార్టీలతో ఎన్నికల్లో రెండు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ప్రజల కోసం పనిచేస్తున్న వామపక్షల పార్టీల నాయకులను అభ్యర్థులను గెలిపించవలసిన అవసరం ఉందన్నారు.బీజేపీ కానీ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయడం లేదన్నారు. ఈ రెండు ప్రభుత్వాలు వ్యతిరేకంగా ప్రజల కోసం పనిచేస్తున్న వామపాక్షల నాయకులు గెలిపించవలసిన అవసరం ఉందన్నారు. రాబోయే కాలంలో పార్టీని బలోపేతం చేయడానికి రేమద్దుల గ్రామంలోసీపీఐ(ఎం) సభ్యులకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి దేవేందర్ ,జిల్లా కమిటీ సభ్యులు వేణుగోపాల్ ,బాల్యనాయక్ ,ఎం వెంకటయ్య,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో శ్రీ సాయి తిరుమల ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం ఆత్మకూరు మండల బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఉంటు ందని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఒక ప్రకటనల్లో పేర్కొన్నారు. సమావేశానికి చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజ రవు తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఆత్మకూరు మున్సి పాలిటీలోని చైర్మన్, వైస్ చైర్మన్ ,కౌన్సిలర్లు, మండల ప్రజా ప్రతినిధులు జెడ్పీటీసీ, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

21న ఏఐవైఎస్ జిల్లా మహాసభలు

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో అక్టోబర్ 21న వనపర్తి జిల్లా ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలు మండల కేంద్రంలో జరుగు తాయని జిల్లా కార్యదర్శి ఏండి కుతుబ్, అధ్యక్షుడు సంతోష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇట్టి మహాసభలకు రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రీ,రాష్ట్ర సహాయ కార్య దర్శి పి సురేష్ పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. భగత్ సింగ్ ,రాజ్ గురు ,సుఖదేవ్, సుభాష్ చంద్రబోస్ ,స్ఫూర్తితో 1959లో ఆవిర్భవించిన ఏఐవైఎఫ్ లౌకిక ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు, పాలకుల అవినీతి, సమాజంలో దురాచారాలు నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశముల కోసం సమర శీలంగా పోరాడుతుందని తెలిపారు. ఈనెల 29, 30న హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో రాష్ట్ర మహాసభలు నేపథ్యంలో ఈనెల 21న జిల్లా మహాసభలను ఆత్మకూరు పట్టణంలో నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

కార్మిక సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టాంజనేయులు

నవతెలంగాణ- వనపర్తి



వనపర్తి జిల్లా నియోజకవర్గ పరిధిలో ఉన్న కార్మికుల సమస్యలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టాంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం గోపాల్పేట సిఐటియు మండల కమిటీ సమావేశం శ్యామల అధ్యక్షతన కోదండరామ స్వామి టెంపుల్ దగ్గర నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయని, వనపర్తి జిల్లాలో పూర్తి నియోజక వర్గం వనపర్తి నియోజక వర్గం మాత్రమే ఉన్నదన్నారు. మిగతా నియోజకవర్గం కొన్ని మండలాలు దేవరకద్ర, మక్తల్, కొల్లాపూర్ నియోజక వర్గాలు ఈ వనపర్తి జిల్లాలో ఉన్నా యన్నారు. మన వనపర్తి నియోజకవర్గం శాసన సభ్యులు, ప్రస్తుత వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఈ జిల్లాలో ఉండే కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా జిల్లాలో కార్మిక శాఖ జిల్లా అధికారి లేనందువల్ల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంగా ఉన్న మహబూబ్నగర్ వెళ్లి రిజిస్ట్రేషన్ కానీ మిగతా పనులకు వెళ్లాల్సి వస్తుందన్నారు. జిల్లా లేబర్ అధికారి డి .సి .ఎల్ స్థానాన్ని ఇక్కడ ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. గతంలో వనపర్తిలో ఈ.ఎస్.ఐ డిస్పెన్సరీ ఉండేది. ఈరోజు ఏమి లేదు

మున్సిపల్ కార్మికులకు ఇతర అనేకరంగా ల కార్మికులకు ఈఎస్ఐ కార్డులు ఉన్నా ఉపయోగపడ డం లేదు. కాబట్టి వెంటనే ఈఎస్ఐ జిల్లా ఆస్పత్రినీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. జిల్లాలో హమాలీలు, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ , డ్రైవర్లు ఆటో, డీసీఎం, లారీ తదితర వాహనాలు నడుపుతున్న డ్రైవర్లకు ఇతర అనేక రంగాల షాప్ వర్కర్స్ ఇతర కార్మికులకు అందరికీ ప్రత్యేకంగా అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని వీరికి భవన నిర్మాణ కార్మికుల వలె గుర్తింపు కార్డులు ఇచ్చి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు కార్మిక శాఖ మంత్రి హామీ ప్రకారం సైకిల్ మోటార్లు ఇవ్వాలని కోరారు. ఇటీవల కాలంలో పోరాడిన నిరోధిక సమ్మె చేసిన అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు తక్షణం అమలు చేయాలని, నిరవధిక సమ్మె చేసిన ఆశ వర్కర్లకు సమ్మె కాలంలో ఐఏఎస్ అధికారులతో కమిటీ వేస్తామన్నారు. కమిటీ వేయాలని మున్సిపల్ కార్మికులకు, గ్రామపంచాయతీ కార్మికులు, 104 ఉద్యోగులు, ఏఎన్ఎం లు, స్కూల్ స్వీపర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెలు, ఆందోళన, పోరా టాలు నిర్వహించారు. ఎన్నికల కోడ్ తో పోరాటాలు తాత్కాలికంగా వాయిదా పడ్డాయి. ఇప్పటికైనా వివిధ రంగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాం. అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్యేల అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వాళ్ళందరికీ మా డిమాండ్ల పత్రాలు అందజేస్తాం. వాటిని తమ నియోజకవర్గ ఎన్నికల ప్రణాళికలో జత చేసి ఆ సమస్యను పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నాం. సమావేశంలో భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, ఆశా వర్కర్లు, ఐకెపి వివో ఏలు ఆయన సంఘాల నాయకులు సీఐటీయూ సిఐటియు మండల కన్వీనర్ ఎం. కురుమయ్య, నాయకులు లతా, శివ, భూషయ్య, దేవరాజు ,గట్టయ్య, సాంబయ్య, శోభ, రాజకుమారి, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులుకు కనీసం వేతనం అమలు చేయాలి : సీఐటీయూ



నవ తెలంగాణ- వనపర్తి

రాష్ట్ర జనాభాలో 30 శాతానికి పైగా ఉన్న కార్మికులకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. ఖిల్లా ఘనపూర్ సిఐటియు మండల విస్తృత సమావేశం కె . రాములు అధ్యక్షతన జెడ్పీ.హెచ్.ఎస్ బాలికల పాఠశాల ఆవణలోనిర్వహించారు. పుట్ట ఆంజనేయులు ప్రసంగిస్తూ కార్మికుల బాగోగులపై అన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో కార్మికుల సమస్యలు పరిష్కారానికి మేనిఫెస్టోలో చేర్చాల్సిందేనని తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో అక్టోబర్ 16న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన అన్ని రాష్ట్ర, కేంద్ర ట్రేడ్ యూనియన్ ల,ఉద్యోగ ,కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేశారని గుర్తుచేశారు. అన్ని రాజకీయ పార్టీలకు ఎన్నికల ప్రణాళికలో కార్మికుల సంక్షేమం వారి జీతభత్యాల గురించి చేర్చాలని వినతిపత్రాలు అందజేస్తామని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారని తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో వనపర్తి నియోజకవర్గం లో అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రణాళికలో ఈ క్రింది అంశాలు చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జనాభాలో 30 శాతానికి పైగా ఉన్న కార్మికులకు కనీస వేతనం 26,000 అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను అందర్నీ పర్మినెంట్ చేయాలని, అసంఘటిత కార్మికులకు సమగ్ర శాసనం చేయాలని డిమాండ్ చేశారు .73 షెడ్యూలు ఎంప్లాయిమెంట్స్ జీవోలను సవరించాలని, విడుదలైన ఐదు జీవులకు గెజిట్ జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గడువు లోపు పీఆర్సీని 30 శాతంగా ఫైనలైజ్ చేయాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పర్మినెంట్ ఉద్యోగుల వలె సమాన పనికి - సమాన వేతనం అమలు చేయాలని , ఐఆర్,పిఆర్సి అమలు చేయాలని కోరారు. స్థానిక సంస్థల్లో పని చేసే గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వారికి పెన్షన్ 7000 చెల్లించాలని, స్కీం వర్కర్లైన అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు ఐకెపి వివో ఏలు తదితర స్కీముల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ కార్మికులుగా 45 వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సుల ప్రకారం కార్మికులు గా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. మందుల ధరలు తగ్గించాలని, మందులు, మందుల తయారీ పరికరాలపై జిఎస్టి ఎత్తివేయాలని, నూతన పెన్షన్ విధానం రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ,బీడీ పరిశ్రమ కు నష్ట దాయకమైన కోప్టా చట్టాన్ని రద్దు చేయాలని, మూసేసిన పరిశ్రమలను తెరిపించి ఈ అన్ని రంగాల కార్మికుల సమస్యల పరిష్కారానికి అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో వాటి పరిష్కారానికి ఏం చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు .ఈ సమావేశంలో భవనిర్మాణ కార్మికులు హమాలీలు గ్రామపంచాయతీ కార్మికులు ఆశ వర్కర్లు సంఘాల నాయకులు సిఐటియు మండల కన్వీనర్ దాసు, వివిధ సంఘాల నాయకులు శేఖర్, ఇందిరా, పి. పెంటయ్య, రాములు, నాగయ్య శ్రీనివాసులు, కురుమయ్య, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక
3
నాగర్ కర్నూల్
శుక్రవారం | అక్టోబర్ 20, 2023 | www.navatelangana.com

మహాలక్ష్మి అమ్మవారిగా వాసవి మాత



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణంలోని శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్య కాపరమేశ్వరి దేవాలయం దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం 5వరోజు శ్రీ లలితాంబికా మాత అలంకరణలో వాసవి మాత కొలువు తీరారు. అమ్మవారి ని దర్శించుకునేం దుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి వివిధ రకాల ఆహార పదార్థాలు ప్రసాదంగా నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొరివి శేఖర్, బాల రాజు, శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రధాన అర్చకులు శ్రీనివాసులు శర్మ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నాయకులు ఎవరూ పార్టీ మారలేదు

వంగూరు : మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకులు ఎవరు కూడా పార్టీ మారలేదని వంగూరు మండల సీపీఐ(ఎం) కార్యదర్శి బండపల్లి బాలస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు సంబంధించిన నాయకులు ప్రచారం చేస్తుండగా ఇతర పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరారే తప్ప, సీపీఐ(ఎం) నాయకులు ఎవరు కూడా పార్టీ మారలేదని అవాస్తవం అని ఆయన తెలిపారు. మేకల కృష్ణయ్య అనే వ్యక్తి సీపీఐ(ఎం)కు చెందినవారు కాదని స్పష్టం చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

బిజినేపల్లి : మండలంలోని మంగనూర్ గ్రామంలో షావుకుల ఉత్తయ్య మరణించిన వార్త తెలుసుకొని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కుర్మయ్య సర్పంచ్ నాగిరెడ్డి, ఎంపిటిసి తిరుపతయ్య, రఘుబాబుచ ఉరుకోండ నాయినోల్ల నరేందర్ గౌడ్, శివ, శ్రీను, పవన్, భరత్, గ్రామ కమిటీ అధ్యక్షులు వంక వెంకటయ్య, చంద్రశేఖర్, కురుమయ్య, ముదిరాజ్ నాయకులు బోల కృష్ణాయ, నరసింహ, పద్మమ్మ, బెక్కరి శివ, మోహన్, మేస్త్రి సత్యం, జహంగీర్, జగదీశ్వర్ రెడ్డి, తిరుమల్ అతని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు.

నియోజకవర్గ నూతన పాస్టర్స్ కమిటీ ఎన్నిక



అచంపేట్ రూరల్ : నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట నియోజకవర్గం పాస్టర్స్ నూతన కమిటీని గురువారం అచ్చంపేటలోని ఎంపీ షాలేం చర్చి నందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అచ్చంపేట నియోజకవర్గ చైర్మన్‌గా పాస్టర్ మార్టిన్ లూథర్, వైస్ చైర్మన్‌గా యేసుదాసు, కార్యదర్శిగా పాస్టర్ పరంజ్యోతి, సహాయ కార్యదర్శిగా జాన్‌పాల్, కోశాధికారిగా పాస్టర్ రాజరత్నం, సలహాదారులుగా వెంకటయ్య, మోసే, సభ్యులుగా శాలెం రాజు, నియోజకవర్గ మండల సభ్యులుగా డేవిడ్, కృపావరం, అబ్రహాము, జాన్, ఆనంద్, బయన్న, జెకర్యా, ఆనంద్ కుమార్‌లను ఎన్నుకున్నారు.

గ్రామ పంచాయతీ నిర్మాణ పనుల పరిశీలన



బల్మూరు : మండల కేంద్రంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను ఎంపీడీవో దేవన్న, పంచాయతీ కార్యదర్శి చందర్‌నాయక్ గురువారం పరిశీలించారు. పంచాయతీ భావన నిర్మాణ పనులు నాణ్యతగా సక్రమంగా చేపట్టాలని ఎంపీడీవో సూచించారు. ఎప్పటికప్పుడు సంబంధిత పిఆర్ఏఈ అధికారులు పరిశీలించాలని అదేవిధంగా కాంట్రాక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎలాంటి రిమార్కులు ఉన్న సంబంధితపై అధికారులకు వెంటనే రిపోర్టులు పంపడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని నర్సాయపల్లి అనంతవరం గ్రామాలలో నర్సరీలను పరిశీలించారు.

ఆలయానికి విరాళాలు



వెల్దండ : మండల పరిధిలోని కొత్త గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులకు గురువారం పలువురు ఆలయ నిర్మాణం కోసం విరాళాలు అందజేశారు. గ్రామానికి చెందిన బాదేపల్లి సాయిలు గౌడ్ రూ.10వేలు, తిరుమన్ దాసు మల్లయ్య గౌడ్ రూ.10వేలు, కోమ్మగొని నరసింహ గౌడ్ రూ.5వేలు చొప్పున ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజు గౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు అల్లాజీ గౌడ్, మండల నాయకుడు ఉడుతాల వెంకటయ్య గౌడ్, మడ్డి అంజయ్య గౌడు, బలరాం గౌడ్, మేస్త్రి ఉపేందర్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



వంగూర్ : మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోమిరే సత్యం గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్నీ తెలుసుకొని వంశీకృష్ణ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని పరమర్శించి అచ్చంపేట్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, పెద్దలు, యువకులు, పాల్గొన్నారు.

అడవి బిడ్డలకు రగ్గుల పంపిణీ



అచ్చంపేట : ఫౌండేషన్ చంద్రశేఖర్ కొండ అమెరికా వారి సహకారంతో నల్లమల్ల లోతట్టు అడవి ప్రాంతంలోనీ కృష్ణానది సమీపంలోని గీసుగండి, చెంచు పెంటలలో నివసిస్తున్న 26మంది చెంచు కుటుంబాలకు చలి తీవ్రతలు గుర్తుపెట్టుకొని రూ.25వేల విలువ చేసే రగ్గులు, చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన శివా రాచర్ల వారి కుటుంబ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ చారకొండ బాలకృష్ణ, బయ్యన్న, లింగయ్య పాల్గొన్నారు.

మహాచండీ దేవి అలంకరణలో వాసవి మాత

కందనూలు : జిల్లా కేంద్రంలో వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 5వ రోజు వాసవి మాత మహాచండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రాతంకాలపూజ గోపూజ విశేష పూజా దంపతులచే అమ్మవారి ఉత్సవ మూర్తికి విశేష అభిషేక పూజ, సామూహిక పూజలు నిత్యహోమం మహా నీరాజనం అనంతరం వేలాది మందికి సాంప్రదాయ సహపంక్తి భోజనాన్ని నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులకు, కార్యక్రమానికి సహకరించిన దాతలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాలలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్, ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీనివాస సిండికేట్, మహిళా సిండికేట్ సభ్యులు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని ఎల్లమ్మ రంగాపూర్ గ్రామంలో ఎస్‌బీఎం అనే రియల్ ఎస్టేట్ సంస్థ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిం చారు. గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేస్తా మని సంస్థ యజమాన్యం సాంబశివుడు, బాలకృష్ణ, క్యామ మల్లయ్య తెలి పారు. రంగాపూర్ గ్రామానికి చెందిన క్రికెట్ యువకులకు క్రికెట్ కిట్‌కు సంబంధించి అచ్చంపేట్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య రూ.10వేలు అందజేశారు. ఆయన మాట్లాడుతు ఆట పాటలతో అన్ని రంగాలలో కూడా యువకులు ముందుండాలని ప్రోత్సాహిస్తూ టాలెంట్ అనేది ఒక్కరికి మాత్రమే సొంతం కాదు అందరిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుంది, దానిని అవకాశం ఉన్నపుడే నిరూపించుకోవాలని యువతకు ప్రోత్సాహం అందిస్తున్నారు.

అరచేతిలో ఎన్నికల సమాచారం : కలెక్టర్

నవతెలంగాణ-కందనూలు

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ ఏర్పాటుపై నాగర్‌కర్నూల్ జిల్లా పౌర సంబంధాల శాఖ అందిస్తున్న ప్రత్యేక కథనం. అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 30న జరగనున్న ఎన్నికలకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి పకడ్బందీ చర్యలు చేపట్టారు. క్షణాల్లో సమాచారం అందుబాటులో ఉంచేందుకు, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు యాప్‌లు, వెబ్‌సైట్‌లను తీసుకొచ్చారు.

సువిధ యాప్..

ఈ యాప్ పూర్తిగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఉపయోగపడుతుంది. సింగిల్ విండో సిస్టమ్ ద్వారా ఆన్‌లైన్‌లో ప్రచార వాహనాలకు, మైకు, సభలు, సమావేశాలకు, తదితర పలు రకాల అనుమతులు పొందడానికి వీలుంటుంది. ఈ పోర్టల్‌ను వినియోగించుకుని అభ్యర్థులు తమ ఇంటి నుంచే అనుమతులు పొందవచ్చు. సంబంధిత నోడల్ అధికారి, సెక్షన్ అధికారులు, ఐటీ అధికారులు అందుబాటులో ఉంటారు. దరఖాస్తుదారు ఆన్‌లైన్‌లో పొందుపర్చిన పత్రాలను పరిశీలించి అన్నీ సక్రమంగా ఉంటే అనుమతులిస్తారు.

పీడబ్ల్యూడీ సీనియర్ సిటిజనులకు ఇంటి నుండే ఓటు..

కేంద్ర ఎన్నికల సంఘం ఈ ఎన్నికల్లో పీడబ్ల్యూడీ(పర్సన్ విత్ డిజబిలిటీస్) యాప్‌ను దివ్యాంగుల కోసం అందుబాటులోకి తీసుకొచ్చారు. ఓటరు దరఖాస్తులు నింపేందుకు డోర్ స్టెప్ సౌకర్యం ఉంటుంది. వారికి కావల్సిన వీల్చైర్ లాంటి సౌకర్యాలు కోరవచ్చు. దృష్టి లోపం ఉన్నవారికి అభ్యర్థుల పేర్లను వినగలిగే అవకాశం, తదితర సేవలను పొందవ చ్చు. కాగా ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశపెడుతున్న ఈ విధానంతో పోలిం గ్ బూత్‌ల వద్ద కలిగే ఇబ్బందుల నుంచి వృద్ధులు, దివ్యాంగులకు ఉపశమనం లభించనుంది. జిల్లాలో 15,330మంది దివ్యాంగ ఓటర్లు ఉండగా, 80 ఏళ్లకు పైబడ్డ సీనియర్ సిటిజన్స్ 8,139మంది ఓటర్లు ఉన్నారు.

నిరంతర పర్యవేక్షణ!

అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంది. ఓటర్లకు స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించి ప్రలోభాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా 5 చెక్‌పోస్టులు, 10 నిఘా బృందాలను రంగంలోకి దింపింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఆయా బృందాలు నీడలా అభ్యర్థులను, పార్టీలను వెంటాడనున్నాయి. ఎన్నికల కోడ్ బృందాలు జిల్లాస్థాయి నోడల్ అధికారి పర్యవేక్షణలో ఎంసీసీ బృందాలు ముమ్మరంగా తనిఖీ చేస్తున్నాయి. ప్రతి మండలానికి, మున్సిపాలిటీ పరిధిలో ఒక మోడల్ కోడ్ కండక్ట్ బృందాన్ని ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో నలుగురు సభ్యులకు తగ్గకుండా ఉంటారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్, కార్యదర్శులు, పోలీసులు, వీడియో గ్రాఫర్, ఇతర సిబ్బంది బృందంలో ఉన్నారు. ఓటరు మార్పులు చేర్పులకు కూడా దరఖాస్తు అందుబాటులో ఉంది. పత్రాలు, వివరాలతో కూడిన దరఖాస్తును అప్లోడ్ చేస్తే ఈ ఆర్డకు చేరుతుంది. ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో తనిఖీ చేసుకోవచ్చు. ఇ-ఎపిక్ కార్డును పొందవచ్చు. ఈ ప్రక్రియ అక్టోబర్ 30 వరకు కొనసాగ నుంది. వీడియో వ్యూయింగ్ టీం, వీడియో సర్వే లైన్ టీంలతో పాటు ఇతర బృందాలు కూడా ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యం అవుతున్నాయి. కలెక్టరేట్లు 24/7 నిరంతరం 1950 టోల్ ఫ్రీ నంబర్ను అందుబా టులో ఉంచారు. అక్టోబర్ 18 సాయంత్రం 4గంటల వరకు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన 1950 కాల్ సెంటర్‌కు వచ్చిన 788 ఫోన్ కాల్స్‌ను వారి సందేహాలను నివృత్తి చేశారు. బ్యాంకు లావాదేవీలపై ప్రత్యేకంగా దృష్టి ఎవరైనా బ్యాంకు ఖాతా లో ప్రతిరోజు రూ.లక్ష నగదు జమ, ఉపసంహరణ చేసినా, నెలలో రూ.10లక్షలు పైబడి నగదు ఉపసంహరణ, ఇతరులకు ట్రాన్సుర్ చేసినా ఖాతా వివరాలపై ప్రత్యేక దృష్టి సాధించారు. ఆన్‌లైన్‌లో జరిగే లావాదేవీలపై గట్టి నిఘా ఉంచారు. బ్యాంకర్లు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు వ్యవహరించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని బ్యాంకర్లకు ఇదివరకే జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్ కుమార్ ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో సుమారు 3,797మంది సిబ్బంది అవసరమవుతారన్న అంచనా ఉంది. నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయనున్న 793 పోలింగ్ కేంద్రాలకు తగ్గట్టుగా ఎన్నికల సిబ్బందిని సమకూర్చురు. నాగర్‌కర్నూలు నియోజ కవర్గంలో 259 పోలింగ్ స్టేషన్లు, అచ్చంపేట నియోజకవర్గంలో 265 పోలింగ్ స్టేషన్లు, కొల్లాపూర్ నియోజకవర్గంలో 269 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో ఒకరు పీవో, ఒకరు ఏపీవో, ఇరువురు పోలింగ్ క్లర్క్‌లు విధులు నిర్వహించే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



ఎన్నికల ఏర్పాట్లు, నిబంధనలు అమలు చేస్తున్నాం..



ఎన్నికల ఏర్పాట్లు, నిబంధనలు అమలు చేస్తున్నాం. ఎన్నికల నియామవళి అమల్లోకి వచ్చిన వెంటనే వాటన్నింటినీ కఠినంగా అమలు చేస్తున్నాం. మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను అనుగుణంగా వ్యవహరిస్తూ, ఎప్పటిక ప్పుడు ఎన్నికల యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూనే రాజకీయ పార్టీలు, ఓటర్లలో నమ్మకాన్ని పెంచేవిధంగా జిల్లాలో ఎన్నికలను ప్రజలు స్వేచ్ఛగా, శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు కల్పిస్తున్నాం. అన్ని రకాల వ్యవస్థలు పకడ్బందీగా పనిచేసేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తాం.

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.ఉదయ్‌కుమార్

కాంగ్రెస్ విజయం ద్వారానే కల్వకుర్తి అభివృద్ధి : ఎమ్మెల్సీ

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కాంగ్రెస్ విజయం ద్వారానే కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కురుమిద్ద గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జ్యోతి రవీందర్, మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్, దామోదర్ గౌడ్‌తో పాటు అధికార పార్టీకి చెందిన ఆరుగురు వార్డు సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయన వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు గ్రామంలో భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి కసిరెడ్డి బతుకమ్మ ఆడారు. అనంతరం గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాల వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే గృహలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి పేద మహిళలకు నెలకు 2,500 చెల్లిస్తామన్నారు. వంటగ్యాస్ సిలిండర్ 500లకే అందిస్తామని, ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామన్నారు. ప్రతి ఏటా 15 లక్షల వరకు రైతుకు పెట్టుబడి సహాయం అందిస్తామని, రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి విషయంలో ఇప్పటి వరకు ఉన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేసింది శూన్యమని మండిపడ్డారు. హైదరాబాద్ నగరానికి అతి సమీపంలో ఉన్న కల్వకుర్తి ఇప్పటికే ఎంతో అభివృద్ధి చెంది ఉండాల్సిందన్నారు. విద్యాసంస్థలు ఏర్పాటు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని మండిపడ్డారు. నియోజకవర్గ ప్రజలకు తాగు, సాగునీరు, విద్య, వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకటయ్య యాదవ్, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, రాహుల్, సురేందర్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





కసిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరికలు..

వెల్దండ : మండల పరిధిలోని ఫల్గు తాండ కు చెందిన వార్డు సభ్యులు దీప్లా నాయక్ బుదవారం ఎమ్మెల్సీ, కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఫల్గుతాండ కు వచ్చిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్‌తో కలిసి పార్టీ కండువా కప్పి కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుట్ట రాంరెడ్డి, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత అంగన్వాడీలదే : సీడీపీఓ





అచ్చంపేట : నేటి బాలలే.. రేపటి పౌరులు ఆ పౌరులను భారత పౌరులుగా తీర్చిదిద్దే బా ధ్యత అంగన్వాడి కేంద్రాల టీచర్లదేనని అచ్చంపేట ప్రాజెక్టు సీడీపీఓ దమ యంతి అన్నారు. గురువారం అచ్చంపేట ప్రాజెక్టు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలసదనంలో ప్రాజెక్టు మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీస్కూల్ కార్యక్రమాలు సంభాషణ కథలు, ఆటలు, పాటలు, టీచర్స్ ద్వారా నాట్య కృత్యాలు నిర్వహించి, నవంబర్ నెలకు రివ్యూ చేయాలన్నారు. పిల్లలకు అనుభవాల ద్వారా నేర్పించాలన్నారు. కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి, ఏసీడీపీఓ కమల, జిల్లా కో-ఆర్డినేటర్ విజ్ఞాన్, ఉమెన్స్ హబ్, ఐసీడీఎస్, కోనేరు సంస్థ, సూపర్వైజర్స్, పోషణ అభియాన్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

బల్మూరు : బల్మూరు ప్రాజెక్టులో ఉన్న అంగన్వాడి కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని ఐసీడీఎస్ జిల్లా అధికారి వెంకటలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని రామ్‌నగర్ కాలనీలో రైతు వేదిక భవనంలో బల్మూరు ప్రాజెక్టు స్థాయి అంగన్వాడి కార్యకర్తల మీటింగ్‌కు ఆమె హాజరయ్యారు. కార్యక్రమంలో బల్మూరు ప్రాజెక్టు సీడీపీఓ లక్ష్మి, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరికల జోష్

నవతెలంగాణ-ఉప్పునుంతల



మండలంలోని ఈరట్వానిపల్లి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు 60మంది నాయకులు, కార్యకర్తలు గురువారం బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో సర్పంచ్ లింగమ్మయ్య, ఉప సర్పంచ్ మూడవత్ భీచ్య, గువ్వాలోనీ పల్లి మాజీ సర్పంచ్ కుమారుడు రమేష్, సీనియర్ నాయకులు చంద్రమౌళి, హనుమంత్, రాజేందర్, సత్యయ్య, హర్యా, శంకర్, మహేష్, వెంకటేష్, అనిల్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట, అనంతరెడ్డి, జడ్పీటీసీ ప్రతాపరెడ్డి, మండల నాయకులు నర్సింహా రెడ్డి, వెలటూర్ ఎంపిటిసి రంగారెడ్డి, ఘనపురం శ్రీనివాస్ రెడ్డి, కొరటికల్ రఘుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఇంచార్జి శేఖర్ గౌడ్, గ్రామ అధ్యక్షులు బల్ నాయక్, నర్సింహా, రాములు, శంకర్ పాల్గొన్నారు.



బిజినేపల్లి : మండలంలోని కారుకొండ గ్రామ సర్పంచ్ మిద్దె శ్రీశైలం డిప్యూటీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కొండలరావు వార్డు మెంబర్లు సాయిలు, విష్ణు, నిరంజన్‌రావు, రమేష్‌రావు, రమేష్ గౌడ్, వెంకట్రావు, నరేందర్ రెడ్డితో పాటు దాదాపు 150మంది నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ అభ్యర్థి కూచుకుల్లా రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, మాజీ సర్పంచ్ బాలరాజు పాల్గొన్నారు.

డిసెంబర్ 4న చలో ఢిల్లీ

నవతెలంగాణ-కందనూలు

డిసెంబర్ 4న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొమ్ము భరత్ అన్నారు. కేవీపీఎస్, డీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ఈనెల 29న జిల్లాసాయి దళిత సమీట్ జయప్రదం చేయాలని ఆయన కోరారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న అధ్యక్షత నిర్వహించగా, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం డిసెంబర్ 4న జాతీయస్థాయిలో మహాధర్నా నిర్వహిస్తామన్నారు. జిల్లా నుండి పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చినంక దళితులు, మహిళలపై దాడులు హత్యాచారాలు, హింస పెట్రేగిపోయాయన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రపతికి అందించడానికి ప్రతి గ్రామంలోని దళిత వాడలో సంతకాల సేకరణ చేసి వాటిని డిసెంబర్ 4వ తేదీన చలో ఢిల్లీ సందర్భంగా అందించాలని కోరారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిపేట భాస్కర్, డిహెచ్‌పిఎస్ నాయకులు స్వామి, మహేష్, బాలయ్య, లక్ష్మయ్య జగన్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే బడుగు బలహీనవర్గాల అభివృద్ధి


- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కే.రాజేష్ రెడ్డి



తెలకపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని నాగర్‌కర్నూల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలో ని ఆలేరు గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చేరుకున్న వారు ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఏర్పాటు చేసే 6 గ్యారెంటీ స్కీమ్ గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బిజినపల్లి మండల జడ్పిటిసి హరిచరణ్ రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య తాడూరు జడ్పిటిసి రోహిణి గోవర్ధన్ రెడ్డి, తెలకపల్లి జడ్పిటిసి సుమిత్ర, ఎంపిటిసి ఈశ్వరయ్య, రమేష్, ఆనంద్, ఎంపిటిసి ఉమాదేవి కుమార్, మాజీ వైస్ ఎంపీపీ పర్వతాలు, ఐఎన్‌టియుసి శ్రీనివాసులు, శైన్‌పల్లి సర్పంచ్ అవంతి శంకర్, రంగారెడ్డి, బుచ్చిరెడ్డి, గీతారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల మీద వ్యాసరచన పోటీలు

- అదనపు ఎస్పీ రామేశ్వర్



కందనూలు : అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలో పోలీసు అమరవీరుల మీద వ్యాసరచన పోటీలు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. దీనిలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా మెడికల్ కాలేజీలో దాదాపుగా 200 మంది విద్యార్థులతోటి పోలీస్ అమరవీరుల సమస్మరణ దినం మీద వ్యాసరచన పోటీలు నిర్వహిస్తు న్నట్లు నాగర్‌కర్నూల్ అదనపు ఎస్పీ రామేశ్వర్ తెలిపారు.

పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

వెల్దండ : మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో యాదవుల కుల దైవం పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోరటి శ్రీనివాస్, ఎంపిటిసి చక్రవర్తి, కాంగ్రెస్ నాయకులు, సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, జియాగూడ అధ్యక్షులు జక్కుల జంగయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ నెంట రాజు పూజ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు కాగుల మల్లేష్, కుల పెద్దలు అయ్యన్న, చంద్రయ్య అంజయ్య, వెంకటయ్య, శ్రీశైలం, శ్రీను, బాలరాజ్, వార్డు సభ్యులు ప్రసాద్, మల్లేష్, శివరాం, సాయి, యాదయ్య రఘు వెందర్ ఉన్నారు.

గులాబీ గూటికీ..



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం గట్టు మండల కేంద్రానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు ఆయా పార్టీలను వీడి ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికీ ఎమ్మెల్యే గు లాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచు జీ. మోహన్ గౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జయ సింహా రెడ్డి, మాజీ వార్డ్ నెంబర్ ఆంజనేయులు శెట్టి, బీజేపీ యువమో ర్చా మం డల ఉపాధ్యక్షులు నాగయ్య స్వామి, బీజేపీ నాయకులు తెలుగు పరశు రా ముడు, ఉప్పరి గోవిందు, విరేష్ గౌడ్, నరసింహులు గౌడు, వడ్డే నర్సింలు,ఈరన్న, నాగేష్, భీమేష్, జలందర్ గౌడ్, ఆంజనేయులు, మల్లేష్, చాకలి భీమేష్, తెలుగు వీరేష్, నర్సప్ప మూర్తి, శివాజీ, నర్సింలు గౌడ్, గోకారి, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను పార్టీ లకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. కొందరూ కులాలు, మతాల పేరుతో మాయ మాటలు చెప్పి చిచ్చు పెట్టడానికి వచ్చే వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ సీఎం కేసీఆర్‌ని, తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, గట్టు మం డల అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్ , కౌన్సిలర్ నర హరి గౌడు, కో ఆప్షన్ మెంబర్, బీఆర్ఎస్ నాయకులు బజారి, రా ము, హనుమంతు రెడ్డి, వెంకటేష్, గట్టు మండల యూత్ అధ్యక్షుడు సం తోష్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ కృష్ణన్న..



గట్టు : ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో భాగంగా మండలంలోని యల్లందొడ్డి గ్రామంలో ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్‌రెడ్డి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచి ఇంటింటికీ కృష్ణన్న ప్రచార యాత్రను ప్రారంభించారు. సర్పంచ్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే తనయుడికి శాలువా కప్పి పుష్పగు చ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన యుడు బండ్ల సాయిసాకేత్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లందొడ్డి గ్రామానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధికి కృషి చేశారని, మరింత అభివృద్ధి కోసం మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ జే.విజయ్, పీఏసీఎస్ చైర్మన్ క్యామ వెంకటేశ్వర్లు, సర్పంచ్ రాధిక గోవింద్, ఎంపీటీసీ కృష్ణ, ఉపసర్పంచ్ సువార్తమ్మ, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగల్ విండో డైరెక్టర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంగడి బసవరాజ్, రాఘవేంద్రగౌడ్, బల్గేరా రామ కృష్ణ నాయుడు, వీరేష్ స్వామి, ఆవుల ఆంజనేయులు , ఈదప్ప , గళ్ల ఆంజనేయులు,పెద్ద ఆంజనేయులు, వై. ఆంజనేయులు, కాపీ రెడ్డి ఆంజనే యులు, నర్సింహులు, తిప్పయ్య, పశువుల హనుమంతు, బసవరాజ్ గౌడ్, వీరేష్ స్వామి, మధు, గోవిందు, జయరాం గౌడ్, భీమేష్, సిద్ధు, ప్రాణేష్, నవీన్, రఫీ, మైబు, నరసింహులు, యూత్ మండల అధ్యక్షులు సంతోష్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆనంద్, కార్యకర్తలు, మహిళలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత.. కేసు నమోదు



అలంపూర్ : అలంపూర్ మండల కేంద్రంలోని ర్యాలంపాడు బ్రిడ్జి వద్ద గురువారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనంపై మద్యం తీసుకు వెళుతున్న వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. సుల్తానాపురం గ్రామానికి చెందిన జి.నాగార్జున గౌడ్ అనే వ్యక్తి తన బెల్ట్ షాప్‌లో మద్యాన్ని విక్రయించేందుకు తీసుకు వెళ తుండగా తమ పోలీస్ సిబ్బందితో కలిసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని, మద్యం మొత్తం రూ. 37 వేల 720ల విలువచేసే 15.1 లీటర్లు మద్యంతో పాటు, ఒక బైక్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కాసాని జ్ఞానేశ్వర్‌ను కలిసిన నాయకులు



నారాయణపేటటౌన్: హైదరాబాదులోని ఎన్టీఆర్ భవన్‌లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ను నారాయణపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు నారాయణపేట నియోజకవర్గం నుంచి దామరగిద్ద మండలం కందెన్‌పల్లి గ్రామ ఉపసర్పంచ్ రాములు యాదవ్‌కు బీ ఫాం ఇవ్వాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాములుయాదవ్, యాబన్న చౌదరి, ఓం ప్రకాష్ ముదిరాజ్, బొంబాయి నర్సింహులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రిటైర్డ్ డీటీకి ఘన నివాళి..

మదనాపురం : మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ డీటీ పల్లెపాగ జయరాములు కుటుంబాన్ని మండలంలోని ఆయా పార్టీల నాయకులు గురువారం నాడు పరామర్శించారు.అనారోగ్యంతో చనిపోయిన జయరాములు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చునిచ్చారు.

నగదు యూబీఐకి చెందింది : కలెక్టర్



జోగులాంబ గద్వాల : రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం.. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేరళ నుంచి యూబీఐ బ్యాంక్ హైదరాబాద్‌కు నగదు ను బదిలీ చేస్తున్నారని మంగళవారం రాత్రి సమచారం వచ్చిందని జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి తెలిపారు. సమచారం అం దిన వెంటనే జిల్లా నుంచి ఆర్ డీ ఓ, లీడ్ బ్యాంక్ మేనేజర్, డీ ఎస్ పీ అధికారులు విచారణ కోసం స్పాట్ కు వెళ్లినట్లు తెలిపారు. నగదుకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. స్టేట్ లో ఉన్న యూబీఐ వారితో పాటు ఎస్ఎల్‌బీసీ నోడల్ అధికారి, ఇన్కమ్ టాక్స్ స్టేట్ లెవల్ అధికారులతో మాట్లాడి నిర్ధారణ చేసిన తర్వాత పోలీస్ ఎస్కార్ట్ ను పెట్టి నగదును యూబీఐ బ్యాంక్ హైదరాబాద్ గమ్య స్థానానికి చేరినట్లు నిర్ధారించుకోవడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

ఎన్నాళ్లీ.. ఎదురుచూపులు..!

- పంట రుణమాఫీ కోసం ప్రదక్షణలు
- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో రైతన్నలు, రబీ సాగుకు తప్పని తిప్పలు

ఉండవల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు తీసుకున్న పంట రుణాలను లక్ష రూపాయల వరకూ మాఫీ చేస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. ఐదు సంవత్సరాల కాలం గడుస్తున్న పంట రుణమాఫీ నేటికీ రైతు ఖాతాలో పూర్తి స్థాయిలో జమ కాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. కొంతమంది రైతులకు రుణమాఫీ వచ్చి చిన్న సన్న కారు రైతులకు పంట రుణమాఫీ అందని పరిస్థితి. తమ ఖాతాలో సొమ్ము జమ చేశారా.. లేదా అని తెలుసుకోవడానికి బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు పలువురు రైతులు పేర్కొంటున్నారు.బ్యాంకు అధికారులు సరైన సమాధానం చెప్పలేక ఖాతాలో చూ డలేక విసిగించుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్బీఐ. గ్రా మీణ వికాస్ బ్యాంకు కెనరా బ్యాంకు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్. వ్యవసాయ సహకార సొసైటీలలో ఈ పరి స్థితి కొనసాగుతుంది. ఇంకా ఎన్నిరోజులు ఎదురుచూస్తూ.. నిరీక్షించాలంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. 2023 సంవత్సరంలో ఖరీఫ్ సాగు వర్షాలు అనుకున్నంతగా కురవకపోవడంతో నష్టాలే రైతులకు సంభవించాయి. రబీ సాగుకు చేతిలో చిల్లి గవ్వ కూడా లేకపోవడంతో పంట రుణమాఫీ సాయం కోసం ఎదురుచూస్తున్నారు. అల్లంపూర్ గ్రామీణ వికాస్ బ్యాంకు లో ఇప్పటివరకు 40శాతం రైతులకు మాత్రమే ఖాతాలో సొమ్ము జమైనట్లు. ఇంకా దాదాపు రూ.5 కోట్లు నిధులు రావాల్సి ఉన్నదని వచ్చిన తదనంతరం రైతుల ఖాతాలో జమ చేస్తామని మేనేజర్ తెలిపారు. ఇలా ప్రతి బ్యాంకులోను ఉండటంతో ఆర్థిక ఇబ్బందులు తప్పడంలేదని పలువురు రైతులు వాపోయారు. రుణమాఫీ సొమ్ము ఖాతాలో జమ చేయడంలో జాప్యం జరుగుతుందని అల్లంపూర్ వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ మోహన్ రెడ్డి తెలిపారు. వీలైనంత త్వరగా పంటరుణమాఫీ సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. ఇప్పటికైనా రైతుల ఇబ్బందులను గుర్తించి రుణమాఫీపై ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని ఖాతాల్లో డబ్బులు జమజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఖాతాల్లో జమజేయాలి..



2018లో 60 వేల రూపాయ పంట రుణం తీసుకున్నా. ఇప్పటివరకు రుణమాఫీ సొమ్ము జమకాలేదు. అల్లంపూర్ గ్రామీణ వికాస్ బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా. ఇప్పటికీ దాదాపు 20 సార్లు తిరిగా. పనులు వదులుకో వడంతో పాటు సమయం, రవాణా చార్జీలు వృథా అ య్యాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంట రుణమాఫీ సొమ్మును ఖాతాల్లో జమచేయాలి.

– దేవదానం, రైతు, కాశిపురం గ్రామం.



స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ఈవీఎంలు భద్రపరచడానికి నియోజకవర్గాల్లో స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి వల్లూరి క్రాంతి అన్నారు. గురువారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్సు హాల్‌లో స్ట్రాంగు రూమ్‌ల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కమ్యూనికేషన్ ప్రణాళిక, వాహనాలు ఏర్పాటు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణ తదితర అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 20వ తేదీ ఈవియంలు మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, 21వ తేదీన అన్ని నియోజకవర్గాలకు ఈవీఎంలు పంపనున్నట్లు చెప్పారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు, సీసీ కెమేరాల ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లాలోని అలంపూర్, గద్వాల నియోజకవర్గానికి ఈవీఎం బాక్స్ లు, వీవీప్యాట్ లను తరలించడానికి నియోజకవర్గానికి 2 వాహ నాలు సిద్ధం చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రా లలో ఈవీఎం బాక్స్ లు, వీవీప్యాట్ లను 20 శాతం రిజర్వ్ చేశామని తెలిపారు. ఈ ఆర్ ఓ దగ్గర ఏర్పాటు చేసుకున్న టేబుల్ దగ్గర మానిటరింగ్ వ్యక్తి బార్ కోడ్ ను స్కాన్ చేసి, సీరియల్ నంబర్‌ను చదివి వినిపించి, బాక్స్ సీరియల్ నంబర్ ను రిజిష్టర్ లో ఎంట్రీ చేయాలి. ఆపరేటర్లను వరుసక్రమంలో ఉండాలని అన్నారు. బార్ కోడ్ స్కానింగ్, సీరియల్ నంబర్ నమోదు ప్రక్రియను ఈఆర్ ఓ అరగంట కోసారి రిపోర్టింగ్ చేయాలి. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్ లలో సిబ్బందిని ఎంతమందిని ఏర్పాటు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు, వీవీప్యాట్ లను ఓపెన్ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రానికి సిబ్బంది ఉదయం 8 గంటలకు ప్రారంభించాలి. ఆపరేటర్లకి సరైన శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూసుకోవాలి అన్నారు. ఓటింగ్ ప్రక్రియ ముగిసిన వెంటనే ఈవీఎంల ను స్ట్రాంగ్ రూమ్ లకు తరలించాలి. 24 గంటలు పటిష్ట నిరంతర పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ , అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాస్,ఆర్డీవో చంద్రకళ, సి సెక్షన్ అధికారి నరేష్, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.





ఈవీఎంలను కట్టుదిట్టంగా భద్రపర్చాలి

అలంపూర్ : అలంపూర్ నియోజకవర్గ పరిధిలో నిర్వహించే ఎన్నికల సామాగ్రి ఈవీఎం, వీవీ ప్యాట్ల భద్రత కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. గురువారం అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో గోదాంలను ఎస్పీ రితిరాజ్‌తో కలిసి పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రీ ఈవీఎంలు, వీవీ ప్యాట్ భద్రత ఏర్పాటును పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. గోడౌన్ పరిసరాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, గోళంలో నేటినుంచి నంబర్ వేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, అలంపూర్ తాహసిల్దార్ మంజుల, తదితర అధికారులు పాల్గొన్నారు.



నగదు సరఫరాపై నిఘా పెట్టాలి : ఎస్పీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎన్నికల కోడ్ నిబంధనల మేరకు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నగదు, మద్యం సరఫరా పై నిఘా పెట్టాలని, గ్రామాల్లో ఎప్పటికప్పుడు సమాచారాన్ని పోలీస్ అధికారులు తెలుసుకోవాలని ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు.గురువారం గద్వాల్ టౌన్, ధరూర్, కేటీదొడ్డి, గట్టు, మల్దకల్ పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తమ పరిధిలోని గ్రామాల్లో , పట్టణాల్లో ఎన్నికల దృష్ట్య జరిగే నగదు, మద్యం సరఫరాపై పకడ్బందీగా నిఘా ఉంచి నగదు సీజ్ చేయలని అన్నారు. రోజూ వారిగా విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించి ఎలాంటి రిసిప్ట్ లేకుండా రూ. 50వేలకు మించి తీసుకువెళుతున్న నగదును సీజ్ చేసి జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించాలని అన్నారు. అక్రమంగా రవాణా అవుతున్న లిక్కర్‌ను సీజ్ చేసి కేసులు నమోదు చేయాలనిసూచించారు. పోలీస్‌స్టేషన్ ల పరిధిలోనే రౌడీ షీటర్‌లను ఎన్నికలలో గొడవలను సృష్టించే వారిని ముందస్తుగా గుర్తి ంచి బైండోవర్ కేసులు నమోదు చేయాలని సూచించారు.ఎన్నికల కోడ్ తరువాతా ఆయా పోలీస్ స్టేషన్ ల పరిదిలో ఇప్పటి వరకు సీజ్ చేసిన నగదు, లిక్కర్,బైండోవర్ కేసుల వివరాలను పరిశీలించారు. గత ఎన్నికల్లో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోజు గ్రామాలను సందర్శించి ముందస్తు సమచారం తెలుసుకోవాలని ఎస్సైలకు సూచించారు. గ్రామాల్లో బెల్ట్ షాపులకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. గ్రామాల్లో ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తూ, ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాన్ని సమీపించే దారులను పరిశీలించాలన్నారు. ఆయా గ్రామాలలో ప్రజాప్రతినిధుల వివరాలు , బెల్ట్ షాపుల వివరాలు, గతంలో ఎన్నికల సందర్భంగా ఆయా గ్రామాలలో నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలను ఇన్సిడెంట్స్ ఫ్రీ గా జరిగేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు .కర్నాటక రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం లోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీలు నిర్వహించాలని సూచించారు. వాహనాల తనిఖీల సమయంలో వీడియోగ్రఫీ తీసుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో డీఎస్పీ పీ. వేంకటేశ్వర్లు, గద్వాల సీఐ శ్రీనివాస్, గద్వాల్ టౌన్, ధరూర్, కేటీదొడ్డి, గట్టు, మల్దకల్ ఎస్సైలు శ్రీకాంత్ , శివానంద గౌడ్, వెంకటేష్, నందికర్, కళ్యాణ్ కుమార్ పాల్గొన్నారు.

రాజ్యాధికారంతోనే అభివృద్ధి, సంక్షేమం

- జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్
- పెంచికలపాడులో ప్రజా చైతన్య యాత్ర



గట్టు : రాజ్యాధికారంతోనే నడిగడ్డ ప్రాంత అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు.గురువారం మండలంలోని పెంచిక లపాడు గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వ ర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర కార్యక్ర మానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరై మాట్లా డారు. నడి గడ్డ ప్రాంతంలో బహుజనులకు ఆత్మగౌ రవం లేనందుకే నడిగడ్డ ప్రజల తరపున ప్రశ్నించే గొంతు కగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదల తర పున అభివృద్ధి సంక్షేమం ఆత్మగౌరవం కోసం పోరా టం చేస్తున్నా మని అన్నారు. నడిగడ్డ ప్రాంత ప్రజ లను చైతన్యం చేయడానికి ప్రజా చైతన్య యాత్రను ప్రారంభి ంచినట్లు తెలిపారు.70 సంవత్సరాల నుంచి ఒకే కుటుంబానికి అధికారం ఇచ్చినప్పటికీ బంగ్లా పాలకులు ఏమాత్రం కూడా గద్వాల ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదని ఎద్దేవాచేశారు. వచ్చే ఎన్నికల్లో బంగ్లా కుటుంబానికి ఓటుతో బుద్ధి చెప్పాల్సిన అవ సరం ఎంతైనా ఉందన్నారు. నడిగడ్డ విద్య వైద్యం, అభివృద్ధి, సంక్షేమం రాజ్యాధికారంతోనే సాధ్యమ న్నారు. గద్వాల కోటపై బహుజన జెండాను ఎగర వేయాలని అన్నారు. నడిగడ్డ ప్రజలు ఒక్కసారి అవ కాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డహక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, ఎ ల్యూర్ రంగన్న, నాయకులు రంగస్వామి, వెంక ట్రాములు, పరశురాముడు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, గ్రామ అధ్యక్షుడు కుర్వ ఆంజ నేయులు, రాముడు, అహ్మద్, కుర్వ కొండన్న, నా గన్న, మధుర్ తిక్కన్న, వాయిదుల్లా, రఫీ, ఎమునప్ప, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కళ్యాణం



మల్దకల్ : విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మండలంలోని బిజ్వారం గ్రామంలో గురువారం శివ పార్వతుల కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీ మణి బండ్ల జ్యోతి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దుర్గాదేవిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులకు తాం బూలం, గాజులు పంపిణీ చేశారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ప్రజాప్రతినిధులను, నాయకులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వై.రాజారెడ్డి, మాజీ ఎంపీపీ వై.సత్యారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రా ములు, తాటికుంట మధుసూదన్ రెడ్డి, బిజ్వారం ఆర్.తిమ్మారెడ్డి, భీమేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, మహిళలు , చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ దేవికి పట్టు వస్త్రాల సమర్పణ

నవ తెలంగాణ - అలంపూర్



దసరా నవరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణలో భాగంగా జోగులాంబ బాల బ్రహ్మేశ్వరులకు గురువారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రితిరాజ్ తో కలిసి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రా లను జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వరులకు సమ ర్పించారు. ఈ వస్త్రాలను ఆలయ అర్చకులకు అంద జేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో చంద్రకళ, తహసిల్దార్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

స్కందమాతా దేవి అలంకరణ..

దసరా నవరాత్రి ఉత్సవాల భాగంగా జోగులాంబ దేవికి స్కందమాత అలంకరణ చేశారు. ఆలయాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమాలను కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్, చైర్మన్ చిన్నకృష్ణయ్యలు పర్యవేక్షించారు.

ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



గట్టు : మండల కేంద్రంలోని అంబా భవానీ దేవాలయంలో ఐదో రోజు అమ్మవారికి ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అనంతరం శ్రీ మహా చండీ దేవి అలంక రణలో అమ్మవారిని కూరగా యలతో అలంక రించారు. ఈ కార్యక్ర మంలోని ఆలయ కమిటీ సిబ్బంది, మహి ళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



నారాయణపేటటౌన్ : నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి, స్వాతి రెడ్డి దంప తులు గురువారం కర్నూలు జిల్లా మంత్రాలయంలో రాఘవేంద్ర స్వామిని దర్శించున్నారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రాలయ రాఘవేంద్ర స్వామి పీఠాధిపతులు ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి దంపతులను శాలువాతో సన్మానించారు. అనంతరం జ్ఞాపకను అందజేసి ఆశీర్వది ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావాలని, స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. తనను కూడా మూడవసారి ప్రజలు ఎన్నుకోవాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

పేట జిల్లా కోర్టు పీపీగా ఆకుల బాలప్ప



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటైన నూతన కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఆకుల బాలప్ప నియామకమైనట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నియామక పత్రాన్ని అందించినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యో గేష్ గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నియామక పత్రాన్ని సమ ర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ నూతనంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఎన్నికైనందుకు ఏ. బాలప్పకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి : కలెక్టర్

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు మీడియా తన వంతు సహకారం అందించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో 3,100 లీటర్ మద్యం పట్టుకోవడం జరిగిందన్నారు. అలాగే రూ.54 లక్షలు నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. నగదుకు సంబంధించి గ్రీవెన్స్ కమిటీకి తగిన ఆధారాలు చూపితే తిరిగి డబ్బులు పొందవచ్చు అన్నారు. గ్రీవెన్స్ కమిటీలో సీఈఓ, డీటీఓ, కోఆపరేటివ్ అధికారి ఉంటారని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9:30 నుంచి రాత్రి వరకు టీంలు పర్యవేక్షిస్తూ ఉంటారని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు రూ.10 లక్షలు దాటితే ఐటి వారికి అప్పగిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై మూడు కేసులు ఎఫ్ఐఆర్ నమోదైనట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సి విజిల్ డౌన్లోడ్ చేసుకుని ఫిర్యాదులు చేయవచ్చన్నారు. సి విజిల్ తో పాటు జిల్లా ఎన్నికల అధికారుల కార్యాలయాలలో ఏర్పాటు చేసిన కంప్లైంట్ మానిటరింగ్ సెల్‌కు సంబంధించిన సమాచారాలపై విస్తృత ప్రచారం నిర్వహించినట్లయితే ఎన్నికలకు సంబంధించి ప్రజలకు ఫిర్యాదులకు సులభంగా ఉంటుందన్నారు. సి విజిల్ యాప్ పై అన్ని గ్రామాలలో పోస్టర్లు ఏర్పాటు చేసి ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకుంటామన్నారు. 1950 టోల్ ఫ్రీ ద్వారా 50 ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఎలాంటి అనుమతి ఐనా ఆన్లైన్ ద్వారా సువిధ ఆప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై డీఆర్డీఏ, ఎస్ డీ సీ మానిటరింగ్ చేస్తారన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన ప్రభుత్వ ఉద్యోగాలను ఇద్దరిని సస్పెండ్ చేసినట్లు తెలిపారు.





ఓటర్ జాబితాను పరిశీలించాలి..

కొత్తగా నమోదైన ఓటర్ జాబితాలో డబుల్ ఓట్లు లేకుండా ఇంటింటికీ వెళ్లి తనిఖీ చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆన్లైన్లో ఎక్కువ దరఖాస్తులు వస్తున్నాయని రాండంగా చెక్ చేయాలన్నారు. ఏపీకార్డులు రెండు రోజులలో పంపాలని ఆదేశించారు. ఎఫ్ ఎస్ టి, వీ ఎస్ టీ వాళ్లు చేస్తున్న పని టూర్ డైరీ సబ్మిట్ చేయాలన్నారు. ఆన్లైన్లో కొత్త ఓటర్లు ఫామ్- 8 ద్వారా వస్తున్న ఓటర్ల పై జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎంసీసీ రిపోర్టు పంపాలన్నారు. ప్రతి ఆన్లైన్ రిపోర్టు తనిఖీ చేయాలన్నారు. అలాగే పొలిటికల్ పార్టీలు వివిధ ఆప్లో అప్లై చేసుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో రామచందర్, తాసిల్దార్ రాణా ప్రతాప్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ పోటీలు

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేట టౌన్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (పోలీస్ ఫ్లాగ్ డే) పురస్కరించుకొని నారాయణపేట జిల్లా పరిధిలోని విద్యార్థిని, విద్యార్థులకు,యువతకు ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ కి సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అధ్వర్యంలో జిల్లా ,రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఈ పోటీలలో విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ పోటీలకు చివరి తేది ఈ నెల 25వ తారీఖుగా నిర్ణయించినట్లు, ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్(3 నిమిషాల నిడివి గల) పోటీలకు సంబంధించి పోలీసు సేవలకు సంబంధించినవి అయి ఉండాలని తెలిపారు. ఆత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం అనగా 2022 అక్టోబర్ నుంచి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలను షార్ట్ ఫిలిమ్(3 నిమిషాల నిడివి గల) తమ పూర్తి వివరాలతో పెన్ డ్రైవ్ లో కానీ సిడి లో కానీ ఈ నెల 25వ తారీఖులోపు నారాయణపేట జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని పీ ఆర్ ఓ సెక్షన్‌లో ఇవ్వాలని సూచించారు. సమాజంలో శాంతి భద్రత పరిరక్షణ కోసం శ్రమించి తమ అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్య పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు.

తనిఖీలో పట్టుబడ్డ రూ.58,500



ఊట్కూర్ : సాదరణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో భాగంగా మండల కేంద్రమైన ఉట్కూరు చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా రూ. 58,500 పట్టుబడినట్లు ఎస్సై గోకరి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఎవరైనా రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకుని వెళ్లరాదని, ఒకవేళ తీసుకుని వెళ్తే రసీదు, తగిన పత్రాలు వాటి వివరాలు ఉండాలని సూచించారు. ఓటర్లను ప్రలోభా పెట్టడానికి డబ్బులు మద్యం తదితర విలువైన వస్తువులు తీసుకోని వెళ్లరాదని సూచించారు.

స్వతంత్ర్య అభ్యర్థి బరిలో నరేందర్



మాగనూరు : మక్తల్ నియోజకవర్గం ప్రజా శ్రేయస్సుకు బీసీ ,ఎస్సీ ,ఎస్టీ, బహుజన వర్గాల సంక్షేమం కోసం తను ఎన్నికల బరిలో ఉంటున్నట్లు కురువ ఆవుల నరేందర్ తెలిపారు. ఉందే కోడు గ్రామం, నర్వ మండలం, మక్తల్ నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థి బరిలో ఉన్నట్లు తెలిపారు. దేవుడి దయతో వ్యాపార పరంగా బాగున్నాను నేను ప్రజా శ్రేయస్సుకు తన వంతు సేవ చేయాలని నిస్వార్థంగా పనిచేయడానికి నాకు అవకాశం కనిపించాలని కోరారు. మక్తల్ నియోజకవర్గంలో స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడిచిన అగ్రకులాలే నియోజకవర్గాన్ని ఏలుతున్నారని, ఇక్కడ బహుజనులు 80 శాతం ఉన్న తమపై 10 శాతం ఉన్న అగ్ర కులాలు పాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మక్తల్ నియోజకవర్గ ప్రజలు ఇప్పటికైనా మేల్కొని సామాజిక వర్గం వారు మేల్కొని తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు వెంకటయ్య, జిల్లా గొర్రెల సంఘ అధ్యక్షులు నాగరాజు, ముసలయ్య పల్లి రాజు, డాక్టర్ సాయి బాబా, ఎంపీటీసీ శివ, మక్తల్ మండల అధ్యక్షులు లింగం, ముట్కూరు మండల అధ్యక్షులు లింగప్ప, మాగనూరు మండల అధ్యక్షులు యుగేందర్, ఆశప్ప, గజలప్ప, ముంబై రాములు, డాక్టర్ ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యార్థుల వివరాల.. నమోదుకు వర్క్‌షాప్



నవ తెలంగాణ - కందనూలు

జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల , జూనియర్ కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ అందరూ అక్టోబర్ 20వ తేదీ శుక్రవారం అన్ని మండల కేంద్రాలలో యూడీఐఎస్ డాటా నందు విద్యా ర్థుల వివరాల నమోదు కోసం నిర్వహించే వర్క్ షాప్ హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపాల్స్ , ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా సమావేశానికి వచ్చేటప్పుడు పాఠశాలల విద్యార్థుల హాజరు నమోదు వివరాలను తీసుకొని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వర్క్‌షాప్ కు హాజరుకావాలని కోరారు.

ఆత్మీయ సమ్మేళన సభకు తరలిరండి

- మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి

మదనాపురం : దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంటలో ఈ నెల 22న జరిగే యువత ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభకు తరలిరావాలని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి కోరారు. మదనాపురం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాలలోని యువజన నాయకులు సభకు అత్యధిక సంఖ్యలో యువతను ఆహ్వానించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్, ఆయా గ్రామాల యూత్ నాయకులు పాల్గొన్నారు.



పూర్తి బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదే

- జిల్లా శిక్షణ నోడల్ అధికారి డీఆర్డీఏ నర్సింగ్ రావు



నవతెలంగాణ - కందనూలు

నవంబర్ 30న నిర్వహించనున్న శాసనసభ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది అవగాహనతో ఉండాలని జిల్లా శిక్షణ నోడల్ అధికారి డిఆర్డిఏ నర్సింగ్ రావు సూచించారు. ఎన్నికల అధికారులు, సిబ్బందికి గురువారం సమీకృత కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ ప్రిసైడింగ్ అధికారులకు ఇంకా శిక్షణ తరగతులు ప్రారంభం కాలేదని కేవలం నాగర్ కర్నూల్ జిల్లాలోనే కలెక్టర్ సూచనల మేరకే సమయాన్ని తీసుకొని ముందస్తుగానే పకడ్బందీగా సిబ్బందికి శిక్షణలు అందించడం జరుగుతుందన్నారు . రేపటితో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు మొదటి విడత తరగతులు శుక్రవారంతో పూర్తి కానున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 2500 మంది ఎన్నికల సిబ్బందికి పూర్తిస్థాయి అవగాహన కల్పించి శిక్షణ తరగతులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. తదుపరి శిక్షణలు ఆయా నియోజకవర్గల స్థాయిలో ఉంటా యన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లు జరిగినా అందుకు బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను తెలుసుకోవాలన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన శిక్షణా తరగతులకు హాజరుకాని సిబ్బంది ఎవరైనా ఉంటే శుక్రవారం నిర్వహించే చివరి శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ఒడీఈఓ. గోవిందరాజులు మాస్టర్ ట్రైనర్ రాజశేఖర్ రావు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికలకు సహకరించాలి : అదనపు కలెక్టర్

నారాయణపేటటౌన్ : సాధారణ ఎన్నికలను విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. గురువారం మక్తల్ తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున ఎన్నికల నిబంధనలను అనుసరించి ప్రతి రాజకీయ పార్టీ నడుచుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ర్యాలీలు, సమావేశాలు ఉంటే ముందస్తుగా అనుమతి తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ సువిధ యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఎన్నికల వేళ ప్రతి ఒక్కరూ నిబంధనల మేరకు నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ , రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో అంచనాలకు అందని ఓటర్ నాడీ..!


- 1989లో ఎన్టీఆర్‌ను ఓడించిన ప్రజలు
- మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన జైపాల్ రెడ్డి, జైపాల్ యాదవ్‌లు



నవతెలంగాణ - కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతి ఎన్నికలలో ఇక్కడి ప్రజలు విలక్షణమైన తీర్పు ఇస్తూ వస్తున్నారు. ప్రతి ఎన్నికలలో ఓటర్ నాడీ అంచనాలకు అందని విధంగా ఉంటుంది. ఇక్కడి నుంచి గెలిచి సంచలనం సృష్టించిన నాయకులను సైతం ఇక్కడి ఓటర్లు చిత్తుగా ఓడించిన చరిత్ర ఉంది. 1957లో కల్వకుర్తి నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకూ అదే పరిస్థితి నెలకొంది. 1989 అసెంబ్లీ ఎన్నకలలో ముఖ్యమంత్రి తో పాటు నేషనల్ ఫ్రంట్ చైర్మన్ హెూదాలో ఇక్కడి నుంచి పోటీ చేసిన ఎన్ టీ రామారావు చిత్తరంజన్ దాస్ చేతిలో ఓటమి చవిచూశారు. అప్పట్లో ఈ నియోజకవర్గ పేరు దేశవ్యాప్తంగా మార్మోగింది. జయింట్ కిల్లర్ గా పేరు పొందిన సూదిని జైపాల్ రెడ్డి ఇక్కడి నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన కేంద్ర మంత్రిగా పలువురు ప్రధానుల మంత్రి వర్గంలో వివిధ శాఖలు నిర్వహించారు. 1957లో ఎస్సీ రిజర్వుడు నియోజక వర్గంగా ఉన్న కల్వకుర్తి 1964లో జనరల్ సీటుగా అ యింది. నియోజకవర్గంలో ప్రస్తుతం ఏడు మండ లాలు ఉండగా అందులో కల్వకుర్తి, వెల్దండ, ఆమన గల్లు, తలకొండపల్లి, మాడుగుల, కడ్తాల్ ఉన్నాయి.











నియోజకవర్గం నుంచి.. గెలుపొందిన ఎమ్మెల్యేలు వీరే..!

కల్వకుర్తి నియోజకవర్గానికి జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో 9 మంది నాయకులు ఇప్పటివరకు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఎస్సీ రిజర్వు సీటు నుంచి 1957 లో మొదటగా శాంతాబాయి ఎమ్మెల్యేగా గెలుపొందారు. మాడుగుల మండలానికి చెందిన జైపాల్ రెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందగా, కడ్తాల్ మండలం చలంపల్లి గ్రామానికి చెందిన జైపాల్ యాదవ్ సైతం మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. కల్వకుర్తి మండలం ఎల్లికట్ల గ్రామానికి చెందిన చిత్తరంజన్ దాస్ రెండుసార్లు, ఎడ్మ కిష్టారెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన వంశీచంద్ రెడ్డి బీజేపీ అభ్యర్థి ఆచారి పై కేవలం 72 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 89లో ఎన్టీ రామారావును ఓడించిన చిత్తరంజన్ దాస్ అప్పటి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 1994 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఎన్టీ రామారావు ఓడించిన చిత్తరంజన్ దాసు స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ఎడ్మ కిష్టారెడ్డి చేతిలో చిత్తుగా ఓడిపోయారు. 1999లో కృష్టారెడ్డి, జైపాల్ యాదవ్ చేతిలో ఓటమి చెందారు. ఆ తర్వాత 2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి ఆచారి పై కిష్టారెడ్డి 20వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి జైపాల్ యాదవ్ చేతిలో కృష్టారెడ్డి కేవలం 7 వందల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ మూడో స్థానంతో సరిపెట్టుకున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి ఆచారి పై కేవలం 3 వేల పైచిలుకు ఓట్లతో జైపాల్ యాదవ్ గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ అభ్యర్థిగా కసిరెడ్డి నారాయణరెడ్డి పోటీలో ఉండగా, బీఆర్ఎస్ అభ్యర్థిగా జైపాల్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా ఆచారి పోటీలో ఉన్నారు. ఈసారి నియోజవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. నియోజకవర్గంలో ఈసారి కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన వాతావరణం కనిపిస్తుంది.

పోలింగ్ స్టేషన్లు, ఓటర్ల వివరాలు..

కల్వకుర్తి నియోజకవర్గంలో పోలింగ్ స్టేషన్లు, ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. మొత్తం పోలింగ్ స్టేషన్లు 262 ఉండగా, మొత్తం ఓటర్లు 2 లక్షల 30 వేల 650 మంది ఉన్నారు. అందులో మహిళ ఓటర్లు 1,13,250 మంది ఉన్నారు. పురుషులు 1,17,383 ఉన్నారు. ఇతరులు ఏడుగురు మాత్రమే ఉన్నారు. ఈసారి కొత్తగా 34, 452 మంది తమ ఓటు హక్కును నమోదు చేయించుకున్నారు. ప్రతి ఎన్నికలలో విలక్షణమైన తీర్పు ఇస్తూ వస్తున్న ఓటరు ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఎలాంటి తీర్పు ఇస్తారో వేచి చూడాలి.

ఆలతోనే నియోజకవర్గ అభివృద్ధి

- జెడ్పీటీసీ కృష్ణయ్య



మదనాపురం : తెలంగాణ రాష్ట్రంలో గడిచిన రెండు పర్యాయాలలో దేవరకద్ర నియోజకవర్గాన్ని ఆల వెంకటేశ్వర్ రెడ్డి అభివృద్ధి బాటలో నడిపించారని జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అన్నారు. గురువారం మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలో ఆల గెలుపుకోసం ఇంటింటి ప్రచారాన్ని సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మ సత్యం, గ్రామ నాయకులతో కలిసి నిర్వహించారు. కేసీఆర్ సంక్షేమ పథకాలతో ప్రజాభివృద్ధి మెండుగా జరిగిందని, మళ్లీ ఆశీర్వదించి భారీ మెజారిటీతో దేవరకద్ర ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో పథకాలపై ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కావలి రాములు, రైతు కో ఆర్డినేటర్ రాములు గౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు శాంత మూర్తి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మార్కెట్ డైరెక్టర్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

నాగర్‌కర్నూల్ జిల్లా మార్కెట్ డైరెక్టర్ గా తిమ్మాజీపేట మండల కేంద్రానికి చెందిన కొత్త వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో గురువారం మండల కేంద్రంలో షాద్ నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో శాలవాలు పూలమాల తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ గోపిక్రిష్ణ జగన్ రాజు కాళ్ళ రాజు శేఖర్ ప్రశాంత్ జోగుశేఖర్ వేణు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.